## పాఠము-13

# అల్లాహ్‌యేతరుల 'శరణు' షిర్కే

ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఈ విధముగా బోధించెను:

وَاَنَّهٗ كَانَ رِجَالٌ مِّنَ الْاِنْسِ يَعُوْذُوْنَ
بِرِجَالٍ مِّنَ الْجِنِّ فَزَادُوْهُمْ رَهَقًا ۝

**"మానవులలో కొందరు జిన్నాతులలోని కొందరిని శరణు వేడుకొను చుండెడివారు. ఈ విధముగా వారి గర్వము అధికమయ్యోను."** ***(72:6)***

హజరత్ ఖౌలా బిన్తె హకీం (రజి అల్లాహు అన్హా)గారి కథనం: ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం ఈవిధముగా ఉద్బోధిస్తుండగా నేను విన్నాను: ఎవరైతే ఏదైనా ప్రదేశములో దిగి, "నేను అల్లాహ్ సృష్టించిన ప్రతి దాని కీడు నుండి అల్లాహ్ సమస్త పదములతో శరణు కోరుచున్నాను" అని దుఆ చదివిన యెడల అతడు అక్కడ నుండి వెళ్ళనంత వరకు ఏ కీడు హాని కల్పించదు." *(ముస్లిం దీనిని పొందుపరచెను)*

## దీనిలో 5 పాఠములు కలవు

1. సూరె జిన్ (72 : 6) ఆయత్ అర్థం.
2. అల్లాహ్‌యేతరుల శరణు కోరటం అల్లాహ్‌కు భాగస్వామ్యం కల్పించి నట్లు.
3. అల్లాహ్ "పదములు" సృష్టి కావు. ఒకవేళ అల్లాహ్ పదములు సృష్టి అయినచో, సృష్టితో ప్రవక్త శరణు కోరే వారే కాదు. ఎందుకంటే సృష్టిలో దేనినైనా శరణు కోరుట అల్లాహ్‌కు భాగస్వాములను కల్పించినట్లు అగును.
4. దీనిద్వారా ఆ దుఆ (ప్రార్థన)యొక్క విశిష్ఠత తెలుస్తోంది.
5. ఏదైనా వక్ర పద్ధతి ద్వారా ఇహలోకంలో లాభము పొందుట లేదా చెడు నుంచి రక్షణ పొందుటకు ప్రయత్నించుట బహుదైవారాధన కాదని అనుకొనుట పొరపాటు.